# గణితం

## రెండవ తరగతి



Tele MANAS

National Tele Mental Health Programme

14416

# టెలీ మానస్ హెల్ప్ లైన్

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States)**

**(14416/1800-89-14416)**

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద టెలీ-మానస్ అను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అక్టోబర్ 2022 నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. టెలీ-మానస్ కార్యక్రమం కింద హెల్ప్ లైన్ నంబర్ 14416 ద్వారా ఉచిత 24×7 ఏకీకృత మరియు సమగ్ర మానసిక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో వివిధ మానసిక సమస్యలకు నిపుణుల ద్వారా చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించబడతాయి. టెలీ-మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన తరువాత మీరు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఈ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి (కాల్ చేసి) చెప్పండి. మార్గదర్శనం పొందండి. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఇతరులను కూడా సహాయం కోరమని చెప్పండి.

# మనోదర్పణ్

**మనోదర్పణ్ (8448440632)** ఈ సేవ ఉచిత చరవాణి సేవ జూలై 2020 నుంచి శిక్షా మంత్రాలయం ద్వారా జాతీయ శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్ లోని మనోదర్పణ్ కక్ష్య ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మానసికశాస్త్ర మార్గదర్శనం మరియు సహాయం అందించడానికి ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 8 గంటల సమయంలో వారంలోని అన్ని రోజుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం, కౌన్సెలింగ్ పొందడానికి ఈ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయవచ్చును.

ఈ పాఠ్యపుస్తకం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ మహారాష్ట్ర, పుణె రూపొందించిన విద్యా పాఠ్యప్రణాళిక ప్రకారం తయారుచేయబడి వారి ద్వారా ధ్రువీకరింపబడినది. ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య: అభ్యాస్ – 2116/(ప్ర.క్ర. 43/16) ఎస్ డి – 4 తేది 25.04.2016 ప్రకారం ఏర్పాటైన సమన్వయ సమితి యొక్క తేది 11.03.2026 నాటి సమావేశంలో ఈ పాఠ్య పుస్తకాన్ని 2026–2027 విద్యా సంవత్సరం నుండి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.



# గణితం

## రెండవ తరగతి

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు
పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–411004

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (Q.R. Code)ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని అంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య–శ్రవణ స్వరూపంలోని అధ్యయన–అధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ: 2026

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వ హక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకము నందలి ఏ భాగముగాని ఉటంకించుట చేయరాదు.

**గణిత విషయ సమితి**

శ్రీ వివేక్ పురాణిక్ (అధ్యక్షులు)

డా. సునిల్ బావిస్కర్ (సభ్యులు)

డా. అశ్విన్ కినార్కర్ (సభ్యులు)

శ్రీ నాగేష్ స్యాతంవార్ (సభ్యులు)

శ్రీ ఉమేష్ నెవసె (సభ్యులు)

శ్రీ అరుణ్ బైస్ (సభ్యులు)

శ్రీ అభిజిత్ బంగాళే (సభ్యులు)

శ్రీమతి పద్మజ వైద్య (సభ్యులు)

శ్రీమతి సొనాలి కులకర్ణి (సభ్యులు)

అశరఫ్ అలీ బషీర్ అహమద్ అన్సారి (సభ్యులు)

శ్రీ సునిల్ ఖాండేకర్ (సభ్యులు)

శ్రీ జ్ఞానేశ్వర్ ఝుగరె (సభ్యులు)

శ్రీ ప్రతాప్‌సింగ్ మోహితె (సభ్యులు)

శ్రీమతి ప్రియాంక బావిస్కర్ (సభ్యులు)

డా. మనీషా యాదవ్
(అభ్యాస్‌క్రమ సమన్వయకులు)

శ్రీమతి వృషాలీ గాయక్ వాడ్
(అభ్యాస్‌క్రమ సమన్వయకులు)

శ్రీ బాలకృష్ణ మాపారి (కార్యదర్శి-సభ్యులు)

**నాణ్యత సమీక్షకులు:**

శ్రీ వినాయక్ గోడ్ బోలే (నాణ్యత నిపుణులు)

అడ్వకేట్ ఈశానీ జోషి (న్యాయ నిపుణులు)

శ్రీమతి వర్షా బట్టు (CWSN నిపుణులు)

**సంయోజకులు**

**శ్రీ బాలకృష్ణ మాపారి**
విశేషాధికారి, గణితం (వి.కా)
పాఠ్యపుస్తక సంస్థ, పుణె

**అనువాదం - సమీక్ష:**
**శ్రీ బేతి మల్లేశం**
**శ్రీమతి విద్యాబెనర్జి**

**అనువాద సంయోజకులు:**
**డా. తులసీ భారత్ భూషణ్**
విశేషాధికారి - తెలుగు (వి.క)
పాఠ్యపుస్తక సంస్థ, పుణె
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి**
సహాయ విశేషాధికారి-తెలుగు (వి.క)
పాఠ్యపుస్తక సంస్థ, పుణె

**ముఖచిత్రం, చిత్రకారుడు**
**శ్రీ వివేకానంద పాటిల్**

**అక్షర కూర్పు**
EXCELLENT PHOTOPRINT PVT. LTD., MUMBAI

**కాగితం :** 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశము :** N/PB/2026-27/200

**ముద్రణ :** M/S. GRAPHIC ARTS, MUMBAI

**నిర్మితి**
**శ్రీమతి మితాలి శితప్**
ఇంఛార్జి, ముఖ్య నిర్మితి అధికారి
**శ్రీ నితిన్ వాణి,** నిర్మితి అధికారి

**ప్రకాశకులు**
**శ్రీ హేమంత్ బాబర్**
ఇంఛార్జి నియంత్రకులు
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ, ప్రభాదేవి
ముంబై-25

## భారత సంవిధానము

ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## భారత సంవిధానము

### పార్ట్ – IV A

# ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

# జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే

భారత – భాగ్యవిధాతా

పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,

ద్రావిడ, ఉత్కల, బంగ,

వింధ్య, హిమాచల, యమునా, గంగా,

ఉచ్ఛల జలధితరంగ,

తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,

గాహే తవ జయగాథా,

జనగణ మంగలదాయక జయ హే,

భారత – భాగ్యవిధాతా

జయ హే, జయ హే, జయ హే,

జయ జయ జయ, జయ హే

# ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# राज्यगीत

जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।धृ।।

भिती न आम्हा तुझी मुळी ही गडगडणाऱ्या नभा
अस्मानाच्या सुलतानीला जबाब देती जिभा
सह्याद्रीचा सिंह गर्जतो शिव शंभू राजा
दरी दरीतून नाद गुंजला महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।१।।

काळ्या छातीवरी कोरली, अभिमानाची लेणी
पोलादी मनगटे खेळती, खेळ जीवघेणी
दारिद्र्याच्या उन्हात शिजला
निढळाच्या घामाने भिजला
देश गौरवासाठी झिजला
दिल्लीचे ही तख्त राखितो, महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा ।।२।।

# ప్రస్తావన

**నా ప్రియమైన పిల్లలకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు స్నేహ నమస్కారములు,**

జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం అదేవిధంగా రాష్ట్ర ప్రణాళిక చట్టం మూలాధార స్థాయి -2024లో పాఠ్యపుస్తకం గురించి వ్యక్తపరిచిన అంచనాలను పరిగణలోనికి తీసుకుని తయారు చేయబడిన రెండవ తరగతి గణితశాస్త్ర పాఠ్యపుస్తకాన్ని మీకు అందిస్తున్నందులకు మిక్కిలి సంతోషిస్తున్నాము.

ఈ పాఠ్యపుస్తకంలోని ఉద్దేశ్యాలు మూలాధార విద్య పాఠ్యప్రణాళిక-2024లో రెండవ తరగతి గణితశాస్త్రం కొరకు ఇవ్వబడిన పాఠ్యప్రణాళిక లక్ష్యాలు, సామర్థ్యాలు మరియు అధ్యయన ఫలితాలకు అనుగుణంగా ఉన్నాయి. అధ్యయన ఫలితాలను దృష్టిలో ఉంచుకుని ఈ అధ్యాయాలను రూపొందించారు. ఈ పాఠ్యపుస్తకంలోని ఉద్దేశ్యాలు వికాస క్షేత్రాలకు అనుగుణంగా ఉంటూ అందులోని పంచకోశాలు మరియు ఇరవై ఒకటవ శతాబ్దపు నైపుణ్యాలను అంతర్భాగంగా కలిగి ఉన్నాయి.

రెండవ తరగతిలోని పిల్లల ఆసక్తులను దృష్టిలో ఉంచుకుని, పాఠ్యపుస్తకంలోని ఉద్దేశ్యాలను రూపొందించేటప్పుడు రంగురంగుల - ఆకర్షణీయమైన చాలా చిత్రాలను పొందుపరచడం జరిగింది. పాఠ్యపుస్తకంలోని చిత్రాలు విద్యార్థుల పూర్వానుభవాల మేళవింపు కలిగినవి, విద్యార్థుల దృష్టిని ఆకర్షించునవి, పాఠ్యపుస్తకంలోని ఉద్దేశ్యాలకు సంబంధించినవి, సమగ్రమైనవి, సమానత్వ సందేశాన్ని అందించునని అదే విధంగా భవిష్య అధ్యయనానికి సహాయపడునవిగా కలవు. పాఠ్యపుస్తకంలో ఉద్దేశ్యాలను సంరచన చేసేటపుడు, గణిత భావనలు సరళమైన భాషలో వివరించడ్డాయి. దీనికొరకు వివిధ చిత్రాలను, పిల్లల భావోద్వేగ ప్రపంచంలోని వివిధ పరిస్థితులను, సంభాషణలను, పరిసరాలలోని వివిధ వస్తువులను మరియు గణిత పెట్టెలోని వివిధ ఉపకరణాలను ఉపయోగించడం జరిగింది.

గణిత భావనలను బలోపేతం చేయడానికి తగినన్ని ఉదాహరణలు ఇవ్వబడ్డాయి. కాఠిన్య స్థాయి ఆరోహణ క్రమం అదేవిధంగా గణితీయ (కమ్యూనికేషన్) సంభాషణకు అవకాశాన్ని కల్పించడానికి ఈ ఉదాహరణలు ఇవ్వబడ్డాయి. అభ్యాసం కొరకు ఇచ్చిన ఉదాహరణలలో చిత్రాలను కూడా ఉపయోగించారు.

ఈ పాఠ్యపుస్తకంలో పజిల్స్, చేసి చూడు, ప్రాజెక్టులు మొదలగు వాటిని చేర్చడం జరిగింది. కథలు, కృత్యాలు, ఆటల ద్వారా పాఠ్యపుస్తకాన్ని బాలమిత్రునిగా చేసి, విద్యను పిల్లలకు ఆసక్తికరంగా, ఆనందదాయకంగా చేసే ప్రయత్నం జరిగింది.

ఉజ్వల భవిష్యత్తు కొరకు అందరికి శుభాకాంక్షలు!

(అనురాధ ఓక్)
**సంచాలకులు**
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె

**పుణె**
**తేది: 19 మార్చి 2026**
**భారతీయ సౌర తేది: చైత్ర శుద్ధ 1 శకం 1948 గుడిపడ్వా**

## అధ్యయన సామర్థ్యాలు మరియు అధ్యయన ఫలితాలు

**పాఠ్యప్రణాళిక ఉద్దేశ్యం :** పిల్లలు పరిమాణం, ఆకారం మరియు కొలతలు వీటి ద్వారా గణితీయ ఆకలనం (అవగాహన) మరియు ప్రపంచాన్ని అర్థం చేసుకొనే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారు.

| అధ్యయన సామర్థ్యాలు | అధ్యయన ఫలితాలు | పేజీ సంఖ్య |
|---|---|---|
| (1) ఒకటి కంటే ఎక్కువ ధర్మాల ఆధారంగా వస్తువులను సమూహాల్లోకి మరియు ఉప సమూహాల్లోకి వేరు చేస్తాడు. | సమూహాల్లోకి మరియు ఉప సమూహాల్లోకి వస్తువులను వేరుచేస్తారు. ఉదాహరణకు, బ్లాకుల సమూహంలో, మొదటగా రంగుల ఆధారంగా, తరువాత ఆ రంగులలోఉన్న ఆకారాల ఆధారంగా, తదనంతరం కొలతల ఆధారంగా బ్లాకులను వేరుచేసి తయారుచేస్తారు. చెట్ల ఆకారాలు మరియు ఊడలను గుర్తిస్తారు మరియు వీటిలో పండ్లనిచ్చేవి, పండ్లనివ్వని అదేవిధంగా వాటిలో తినగలిగేవి, తినలేనివి ఇలా వర్గీకరిస్తాయి. | 76,77 |
| (2) తమ పరిసరాలలోని ఆకారాలు, సంఖ్యలలోని సరళమైన చిత్రాకృతులను గుర్తించి వీటిని విస్తరిస్తారు. | చిత్రాకృతులలోని నియమాలను వర్ణిస్తారు మరియు సంఖ్యలు, చిహ్నాలు, తర్క ఆధారిత అమూర్త ఆకృతి నిర్మితులలో వాటిని ఉపయోగిస్తారు. ఉదాహరణకు, చిత్రాలను గీస్తున్నప్పుడు రంగులను వేస్తున్నప్పుడు రంగులను ఉపయోగించి ఆకృతి నిర్మితులను తయారు చేయుట, సమాన బిందువులను/చిహ్నాలను వివిధ ఆకృతి నిర్మితులలో ఉపయోగించుట. | 78 నుండి 81 |
| (3) 99 వరకు 10 మరియు 20ల అంచెలుగా సంఖ్యలను రెండు విధాలుగా (ముందుకు, వెనుకకు) లెక్కిస్తారు. | సంఖ్యారేఖపై/చతురస్రాకార కాగితంపై బిందువులపై నుండి/చిత్రాలపై నుండి 2 లేదా 3 అంచెలలో అంకెలను వదిలి లెక్కిస్తారు. | 22, 23 |
| | సంఖ్యల పేర్లు 0 నుండి 99 వరకు, పదుల భావన 99 వరకు భారతీయ సంఖ్యల పఠనం, లేఖనం చేస్తారు. | 5 నుండి 10 |
| | 10, 20, 30 లను సమూహాలుగా 99 వరకు సంఖ్యలను లెక్కిస్తారు. | 8 నుండి 10 |
| | రెండు సమూహాలలోని సంఖ్యలను/రాశులను గుర్తిస్తారు. (ఉదాహరణకు. 10 యొక్క 2 సమూహాలు అనగా 20) | 8 నుండి 10 |
| (4) ఆరోహణ మరియు అవరోహణ క్రమాలను 99 వరకు గల సంఖ్య లను రెండు విధాలుగా (ముందుకు, వెనుకకు) లెక్కిస్తారు. | ఇచ్చిన సంఖ్యల ఆరోహణ, అవరోహణ క్రమాలలో అమరుస్తారు. (99 వరకు) | 19 నుండి 21 |
| (5) స్థాన విలువలను ఉపయోగించి 99 వరకు గల సంఖ్యలను చూపడానికి సంఖ్యాచిహ్నాలను ఉపయోగిస్తారు మరియు సంఖ్యలను గుర్తిస్తారు | స్థాన విలువల భావనను ఉపయోగించి, 99 వరకు సంఖ్యలను గుర్తిస్తారు, చదువుతారు, సంఖ్యల పేర్లను రాస్తారు. | 5 నుండి 13 |
| | ఎక్కువలో ఎక్కువ మరియు తక్కువలో తక్కువ రెండంకెల సంఖ్యలను తయారుచేసి వాటిని పోల్చుతారు. (ఇచ్చిన అంకెలను పునరావృతం చేస్తూ మరియు అంకెలను పునరావృతం చేయకుండా రెండంకెల సంఖ్యలను తయారు చేస్తారు) | 14 నుండి 18 |
| (6) సంఖ్యల జతలు చేయడం మరియు విడగొట్టడం సంఖ్యల సమూహాలను తయారు చేయుట లాంటి హుషారైన కృత్యాలను ఉపయోగించి రెండంకెల సంఖ్యల కూడిక మరియు తీసివేతలను తప్పులు లేకుండా చేస్తారు. | కూడిక, తీసివేతలు చేయడానికి 'సంఖ్యల సమూహాలు చేయడం లేదా విడగొట్టడం చేయడం' లాంటి హుషారైన కృత్యాలను ఉపయోగిస్తారు. ఉదాహరణకు, 57 + 33 లో 33 నుండి 3 ను తీసుకుని 57 లో కలిపిన 60 వచ్చిన తరువాత 30 ని కలిపి జవాబు 90 ని కనుగొంటారు. | 64 నుండి 67<br>72 నుండి 75 |
| | స్థానవిలువ భావనను ఉపయోగించి, రెండు సంఖ్యల కూడికను చేస్తారు (మొత్తం 99 కంటే ఎక్కువ కాకుండా). దైనందిన జీవనంలోని సమస్యలను సాధించడానికి వాటిని ఉపయోగిస్తారు. | 24 నుండి 28<br>60 నుండి 63 |
| | స్థానవిలువ భావనను ఉపయోగించి 99 వరకు గల రెండు సంఖ్యల తీసివేత చేస్తారు మరియు దైనందిన జీవనంలోని సమస్యలను సాధించడానికి వాటిని ఉపయోగిస్తారు. | 29 నుండి 33<br>68 నుండి 71 |
| | కూడిక – తీసివేతలలోని సంబధాన్ని అర్థం చేసుకుని వాటిని అన్వయించుకుంటారు. | 34, 35 |
| | పరిచిత పరిస్థితులలోని ఉదాహరణలను సాధించడానికి సరైన గణిత పరిక్రియలను గుర్తిస్తారు. (కూడిక లేదా తీసివేత) | 27, 32<br>33, 63<br>71, 72 |
| | సులభమైన పదసమస్యలను అర్థం చేసుకుని సాధిస్తారు. | 27, 32<br>33, 63<br>71, 72 |
| (7) గుణకారం అనగా మళ్ళీ మళ్ళీ కూడిక మరియు భాగహారం అనగా సమాన పంపిణీ అని అర్థం చేసుకుంటారు. | మళ్ళీ మళ్ళీ కూడికను చేసి 99 వరకు గల సంఖ్యల సులభమైన గుణకారాలను చేస్తారు. (జవాబు: 99 వరకు గల సంఖ్యలు) | 36 నుండి 44<br>97 నుండి 99 |
| | మళ్ళీ మళ్ళీ తీసివేతను ఉపయోగించి భాగహారాన్ని చేయడానికి 99 వరకు గల సంఖ్యలను ఎన్ని సమూహా లను తయారు చేయాలో చెపుతాడు. | 100 నుండి 103 |

| | | |
|---|---|---|
| (8) మూలభూత భౌతిక ఆకారాలు, వాటి పరిశీలన సామర్థ్యం ధర్మాలతో సహా గుర్తిస్తారు, తయారు చేస్తారు, వర్గీకరణ చేస్తారు, అదేవిధంగా వస్తువుల ప్రాదేశిక సాపేక్ష సంబంధాలను అర్థం చేసుకుని స్పష్టం చేస్తారు | త్రిమితీయ ఆకారాలు వాటి పేర్ల ద్వారా గుర్తిస్తారు. (ఉదాహరణకు: దీర్ఘఘనం, ఘనం, శంకువు, స్థూపం, గోళం) వాటి పరిశీలన సామర్థ్యం ప్రత్యేకతల ఆధారంగా వర్ణిస్తారు. ఉదాహరణకు: ఘనానికి 6 ఉపరితలాలు ఉంటాయి. | 1 నుండి 4 |
| | ద్విమితీయ ఆకారాలను వాటి పేర్ల ద్వారా గుర్తిస్తారు. (ఉదాహరణకు: చతురస్రం, దీర్ఘచతురస్రం, త్రిభుజం, వృత్తం) పరిశీలన సామర్థ్యం ప్రత్యేకతల ఆధారంగా వాటిని వర్ణిస్తారు. (ఉదాహరణకు, పుస్తక పేజీలు దీర్ఘచతురస్రాకారంలో ఉండి దానికి నాలుగు అంచులు, నాలుగు మూలలు ఉంటాయి.) | 53 నుండి 39 |
| | సరళ రేఖ మరియు వక్రరేఖల మధ్య భేదాన్ని గుర్తిస్తారు. సరళరేఖ వివిధ ఓరియంటేషన్‌లలో గీస్తారు/చూపుతారు. ఉదాహరణకు, నిలువు, అడ్డం, ఏటవాలు. | 54, 55 |
| | త్రిమితీయ వస్తువుల సహాయంతో (tracing) ద్విమితీయ ఆకృతులను గీస్తారు. | 57 |
| | వస్తువుల నీడలను పరిశీలించి వస్తువులను గుర్తిస్తారు. | 56 |
| (9) చుట్టుపక్కల పరిసరాలలోని వస్తువుల పొడవు, బరువు మరియు ఆకారాన్ని బట్టి సులభమైన కొలతలను కొలవడానికి సాధనాలను మరియు ప్రమాణాలను ఎంచుకుంటారు | సమాన ప్రమాణాల సహాయంతో పొట్టి, పొడవు దారుల నుండి పొడవు మరియు దూరాలను కొలుస్తారు | 45 నుండి 48 |
| | పెన్సిల్, కప్పు, బకెట్టు, చంచాల్లాంటి సమాన ప్రమాణాలను ఉపయోగించి ధారకత, పొడవు, దూరంలాంటి వాటిని కొలుస్తారు. | 48, 51, 52 |
| | సరళమైన త్రాసును ఉపయోగించే అవసరాన్ని గుర్తిస్తారు. | 49, 50 |
| | సరళమైన త్రాసును ఉపయోగించి, ఇచ్చిన వస్తువుల బరువులను పోల్చుతారు. | 50 |
| | పాత్రలను వాటి ఆకారాలను బట్టి క్రమానుసారంగా ఉంచుతారు మరియు నిర్ధారిస్తారు లేదా ప్రత్యక్షంగా నింపి ఖాళీ చేసి నిర్ధారించుకుంటారు. | 52 |
| (10) నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు మరియు నెలలు వీటిలో కాలం యొక్క సులభమైన కొలతలను కొలుస్తారు. | వరుస క్రమంలో వచ్చే కాలాలను అనుభవిస్తారు. (స్థానిక వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకొని) | 83 |
| | రోజు మరియు గంటల ప్రమాణాల ఆధారంగా సమయాన్ని కొలుస్తారు. ఉదాహరణకు, వారంలో 7 రోజులు మరియు రోజులో 24 గంటలు. | 82, 84 నుండి 91 |
| (11) 100 రూపాయల వరకు సాధారణ వ్యవహాలను చేస్తారు. | వివిధ నాణేలు మరియు నోట్లను ఉపయోగించి 100 రూపాయల మొత్తాలను తయారు చేస్తారు. | 92 నుండి 96 |
| (12) పరిమాణం, ఆకారం, ప్రాదేశిక మరియు కొలతల అవగాహన, భావన మరియు సంబంధిత ప్రక్రియలను వ్యక్తపరచడానికి, సరిపడా, యోగ్యమైన శబ్దసంపత్తిని పెంపొందించుకుంటారు | గద్యాన్ని అర్థం చేసుకుని అందులో ఉన్న సాధారణ గణిత సమస్యలను వేరు పరుస్తారు. | 76, 77 |
| | సాధారణ గణిత ఫజిల్లు మరియు పొడుపు కథలు తయారు చేస్తారు. | 104 నుండి 110 |
| (13) పరిమాణం, ఆకారం, ప్రాదేశిక మరియు కొలతలకు సంబంధించిన సులభమైన లెక్కలను సాధిస్తారు మరియు తయారు చేస్తారు | సులభమైన గణితీయ లెక్కలను సాధించే వివిధ మార్గాలను చర్చిస్తారు. | 105, 107 |
| | దోషాలను వెతకటం కొరకు జవాబులను పునఃపరీక్షిస్తారు. | 7, 104 |
| | ప్రభావాలను కలిగించే ఆటలలో మరియు ఫజిల్లలో నిమగ్నమై ఉంటారు. | 105, 110 |

## పాఠ్యపుస్తకాన్ని వాడుతున్నపుడు

**ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సహాయకులు**

- చిత్రాలు, పట్టికలు, నిర్మాణాలు, పరిస్థితులను పరిశీలించు/గమనించు, అర్థంచేసుకో, కృత్యం/ప్రాజెక్టులు, ఆటలు, గణిత సంభాషణల ద్వారా, గణిత పెట్టె, పరిసరాలలోని వస్తువుల సహాయంతో గణితీయ భావనలను వివరించండి.
- ఉపాధ్యాయులు మూర్త మరియు వాడగల వస్తువుల సహాయంతో మూర్త అధ్యయన అనుభవాలను అందించాలి. వస్తువులు, చిత్రాలు, నమూనాలు, సంఖ్యా చిహ్నాలను మూర్తం నుండి అర్ధ అమూర్తానికి, అర్ధ అమూర్తం నుండి అమూర్తం వైపుకు, వెళ్ళే Hands on to Minds on ను నేర్చుకునే శాస్త్రీయమైన ప్రయాణాన్ని కల్పించాలి.
- వినూత్నమైన, ఆలోచింపజేసే, జిజ్ఞాసను మేల్కొలిపే, సృజనాత్మకమైన, విమర్శనాత్మక ఆలోచనలకు అవకాశాన్నిచ్చే, స్వీయ అధ్యయనాన్ని పెంపొందించే వివిధ రకాల ఉదాహరణలను ఇవ్వండి. వాటి నుండి భావనలను బలోపేతం చేస్తూ, పరిష్కారాలను రూపొందించాలి.
- విద్యార్థులకు ఉదాహరణలను/ప్రశ్నలను సాధించడం కంటే వారు స్వతంగా ఉదాహరణలను/ప్రశ్నలను తయారు చేయడం లాంటి ఉన్నతస్థాయి అవకాశాలను వారికి ఇవ్వండి. పాఠ్యపుస్తకంలో కొన్నిచోట్ల దీని గురించి చర్చించబడింది. దీనిని విస్తారంగా విశదపరచండి.
- చాలా ప్రదేశాలలో అన్ని పాఠాలలో అధ్యాయన ఫలితాలను అంతర్లీనం చేయడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకోండి.
- పాఠ్యపుస్తకంలో పాఠం చివరలో ఇవ్వబడిన సూచనలు మార్గదర్శనం కొరకు మాత్రమే, అయితే మీరు స్థానిక పరిస్థితులు, మాండలికం మరియు స్థానిక సందర్భాన్ని పరిగణలోకి తీసుకుని వాటిననుసరించి మీ అధ్యయన అధ్యాపక ప్రక్రియలో ఆవశ్యకతను బట్టి మార్పులు చేయండి.
- తరగతిలోని ప్రతి విద్యార్థికి గణిత భావనలన్ని అర్థం అయినట్టు నిర్ధారించుకోండి.

# విషయ సూచిక


| క్ర.సం. | పాఠం పేరు | పేజీ సంఖ్య |
|---|---|---|
| 1 | జ్యామితీయ ఆకారాలను అర్థం చేసుకుందాం – భాగం 1 | 1 |
| 2 | సంఖ్యలు, సంఖ్యల పేర్లు | 5 |
| 3 | ఒకట్లు మరియు పదులు | 8 |
| 4 | సహజ విలువ, స్థాన విలువ | 11 |
| 5 | సంఖ్యలు చిన్నవి – పెద్దవి | 14 |
| 6 | మూడు సంఖ్యల ఆరోహణ, అవరోహణ క్రమం | 19 |
| 7 | అంచెలను లెక్కించుట | 22 |
| 8 | కూడిక | 24 |
| 9 | తీసివేత | 29 |
| 10 | కూడిక – తీసివేత సహసంబంధం | 34 |
| 11 | గుణకారం | 36 |
| 12 | కొలత | 45 |
| 13 | జ్యామితీయ ఆకారాలను అర్థం చేసుకుందాం–భాగం 2 | 53 |
| 14 | కూడిక (చేతనతో) | 60 |
| 15 | తీసివేత (పదులను విప్పి, వెనకకు లెక్కించి) | 68 |
| 16 | సమాచారాన్ని అర్థం చేసుకుందాం | 76 |
| 17 | చిత్రాకృతులు | 78 |
| 18 | కాలమాపనం | 82 |
| 19 | బాలానంద సమ్మేళనం | 92 |
| 20 | గుణకార ఉపయోగం | 97 |
| 21 | భాగహారం | 100 |
| 22 | గణిత ఫజిల్లు | 104 |

## పరిశీలించు



విద్యార్థులను చిత్రములను పరిశీలించమని చెప్పండి. చిత్రములోని వస్తువులను మరియు వాటి ఆకారాలు (, , , , ) వాటిని గురించి చర్చించండి.

* చిత్రములోని వస్తువులను చూడు. జత అయ్యే ఆకారాన్ని () వస్తువులతో గీతతో జతపరచండి.




## ప్రాజెక్టు

పరిసరాలలోని కింది ఆకారాల వలె కనిపించే వస్తువుల పట్టికను తయారుచేయి.

| స్థూపం | దీర్ఘ ఘనం | గోళం | ఘనం | శంకువు |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

- **పూనమ్ తయారు చేసిన పొదుపు పెట్టె**

| | | | |
|---|---|---|---|
| దీర్ఘఘనాకార ఒక పెట్టెను తీసుకో. |  | | |
| పెట్టె ప్రతి ఉపరితలంపై చుక్కలను పెట్టు. |  | చుక్కలను పెట్టింది. | మొత్తం ఉపరితలాలు |
| పెట్టె ప్రతి అంచుకు లేస్ ముక్కలను పెట్టు. |  | లేస్ ముక్కలను పెట్టింది. | మొత్తం అంచులు |
| పెట్టె ప్రతిమూలలో పూసలను పెట్టు. పై ఉపరితలంపై ఒక గాటు పెట్టు. |  | పూసలను పెట్టింది. | మొత్తం మూలలు |

- **రమేష్ తయారు చేసిన పొదుపు పెట్టె**

| | | | |
|---|---|---|---|
| ఒక స్థూపాకార పెట్టెను తీసుకో. |  | | |
| ఈ పెట్టె ప్రతి ఉపరితలంపై చుక్కలను పెట్టు. |  | చుక్కలను పెట్టాడు. | మొత్తం ఉపరితలాలు |
| ఈ పెట్టె ప్రతి అంచుకు లేస్ ముక్కలను పెట్టు. |  | లేస్ ముక్కలను పెట్టాడు. | మొత్తం అంచులు |
| పెట్టె ప్రతి మూలలో పూసలను పెట్టు. పై ఉపరితలంపై ఒక గాటును పెట్టు. |  | పూసలను పెట్టాడు. | మొత్తం మూలలు |



దీర్ఘఘనం, ఘనం, శంకువు, స్థూపం మరియు గోళం ఈ ఆకార వస్తువులను చేతిలో పట్టుకోనివ్వండి. సమతల ఉపరితలాలు, వక్ర ఉపరితలాలు, అంచులు మరియు మూలలు ఈ భావనను స్పష్టపరచండి.

* వస్తువుల ఆకారాన్ని గుర్తించి ఆ వస్తువుల ఉపరితలం, అంచులు మరియు మూలలను లెక్కించి రాయి.

| వస్తువు | ఆకారం | ఉపరితలం | | అంచులు | మూలలు |
|---|---|---|---|---|---|
| | | సమతలం | వక్రం | | |
|  | ఘనం | 6 | 0 | 12 | 8 |
|  | | | | | |
|  | | | | | |
|  | | | | | |
|  | | | | | |

# సంఖ్యలు, సంఖ్యల పేర్లు




జయేష్ విద్యార్థి పొదుపు బ్యాంకులో 13 రూపాయలు జమ చేశాడు. దాని గురించి అతడు కింది జమ రశీదు నింపాడు.

| విద్యార్థి పొదుపు బ్యాంకు | విద్యార్థి పొదుపు బ్యాంకు |
|---|---|
| పాఠశాల ______ | పాఠశాల ______ |
| ఖాతా నం. 0 0 2 4 తేది 18/12/2025 | ఖాతా నం. 0 0 2 4 తేది 18/12/2025 |
| ఖాతాదారుని పేరు జయేష్ | ఖాతాదారుని పేరు జయేష్ |
| జమచేసే సొమ్ము రూపాయలు (అక్షరాలలో) పదమూడు మాత్రమే | జమచేసే సొమ్ము రూపాయలు (అక్షరాలలో) పదమూడు మాత్రమే |
| సొమ్ము అంకెలలో రూ.లు 13/- | సొమ్ము రూ.లు అంకెలలో 13/- |
| తన్వి<br>క్యాషియర్ సంతకం | తన్వి<br>క్యాషియర్ సంతకం |
| జయేష్<br>చేసేవారి సంతకం | జయేష్<br>చేసేవారి సంతకం |

- పై రశీదులో జమచేసిన సొమ్మును ఎలా నింపాడు? ఇలా వ్యవహారంలో సంఖ్యలు అక్షరాలలో రాస్తారు. సంఖ్యలను అక్షరాలలో రాయడం అంటే వాటి సంఖ్యా పేర్లను రాయడం.

## • 1 నుండి 100 సంఖ్యల సంఖ్యా పేర్లు

| | | | | |
|---|---|---|---|---|
| 1 ఒకటి | 11 పదకొండు | 21 ఇరవై ఒకటి | 31 ముప్పై ఒకటి | 41 నలభై ఒకటి |
| 2 రెండు | 12 పన్నెండు | 22 ఇరవై రెండు | 32 ముప్పై రెండు | 42 నలభై రెండు |
| 3 మూడు | 13 పదమూడు | 23 ఇరవై మూడు | 33 ముప్పై మూడు | 43 నలభై మూడు |
| 4 నాలుగు | 14 పద్నాలుగు | 24 ఇరవై నాలుగు | 34 ముప్పై నాలుగు | 44 నలభై నాలుగు |
| 5 ఐదు | 15 పదిహేను | 25 ఇరవై ఐదు | 35 ముప్పై ఐదు | 45 నలభై ఐదు |
| 6 ఆరు | 16 పదహారు | 26 ఇరవై ఆరు | 36 ముప్పై ఆరు | 46 నలభై ఆరు |
| 7 ఏడు | 17 పదిహేడు | 27 ఇరవై ఏడు | 37 ముప్పై ఏడు | 47 నలభై ఏడు |
| 8 ఎనిమిది | 18 పద్దెనిమిది | 28 ఇరవై ఎనిమిది | 38 ముప్పై ఎనిమిది | 48 నలభై ఎనిమిది |
| 9 తొమ్మిది | 19 పంతొమ్మిది | 29 ఇరవై తొమ్మిది | 39 ముప్పై తొమ్మిది | 49 నలభై తొమ్మిది |
| 10 పది | 20 ఇరవై | 30 ముప్పై | 40 నలభై | 50 యాభై |

| | | | | |
|---|---|---|---|---|
| 51 యాభై ఒకటి | 61 అరవై ఒకటి | 71 డెబ్బై ఒకటి | 81 ఎనభై ఒకటి | 91 తొంభై ఒకటి |
| 52 యాభై రెండు | 62 అరవై రెండు | 72 డెబ్బై రెండు | 82 ఎనభై రెండు | 92 తొంభై రెండు |
| 53 యాభై మూడు | 63 అరవై మూడు | 73 డెబ్బై మూడు | 83 ఎనభై మూడు | 93 తొంభై మూడు |
| 54 యాభై నాలుగు | 64 అరవై నాలుగు | 74 డెబ్బై నాలుగు | 84 ఎనభై నాలుగు | 94 తొంభై నాలుగు |
| 55 యాభై ఐదు | 65 అరవై ఐదు | 75 డెబ్బై ఐదు | 85 ఎనభై ఐదు | 95 తొంభై ఐదు |
| 56 యాభై ఆరు | 66 అరవై ఆరు | 76 డెబ్బై ఆరు | 86 ఎనభై ఆరు | 96 తొంభై ఆరు |
| 57 యాభై ఏడు | 67 అరవై ఏడు | 77 డెబ్బై ఏడు | 87 ఎనభై ఏడు | 97 తొంభై ఏడు |
| 58 యాభై ఎనిమిది | 68 అరవై ఎనిమిది | 78 డెబ్బై ఎనిమిది | 88 ఎనభై ఎనిమిది | 98 తొంభై ఎనిమిది |
| 59 యాభై తొమ్మిది | 69 అరవై తొమ్మిది | 79 డెబ్బై తొమ్మిది | 89 ఎనభై తొమ్మిది | 99 తొంభై తొమ్మిది |
| 60 అరవై | 70 డెబ్బై | 80 ఎనభై | 90 తొంభై | 100 వంద |

* సంఖ్యలను అక్షరాలలో రాయి.

(1) మీ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?
నా తరగతిలో ________ మంది విద్యార్థులు ఉన్నారు.

(2) నీ ఇంటిలో ఎంతమంది వ్యక్తులు ఉన్నారు?
నా ఇంటిలో ________ మంది వ్యక్తులు ఉన్నారు

(3) ప్రస్తుత నెలలో ఎన్ని రోజులు ఉన్నాయి?
ప్రస్తుత నెలలో ________ రోజులు ఉన్నాయి.

* జతపరచుము

| | |
|---|---|
| పదహారు | 27 |
| పద్దెనిమిది | 16 |
| ఇరవై ఏడు | 89 |
| డెబ్భై ఐదు | 18 |
| ఎనభై తొమ్మిది | 75 |

* కింది సంఖ్యల యొక్క సంఖ్యా పేర్లను రాయి.

- 86 ________________
- 92 ________________
- 59 ________________
- 78 ________________
- 67 ________________

* అంకెలలో రాయి

- తాతగారి వయస్సు డెబ్భై మూడు [ ] ఏళ్ళు
- నా వద్ద ముప్పై తొమ్మిది రూపాయలు ఉన్నాయి. [ ] రూపాయలు
- పుస్తకంలో అరవై రెండు పేజీలు ఉన్నాయి. [ ] పేజీలు
- అమ్మ వయస్సు ముప్పై ఏళ్ళు [ ] ఏళ్ళు
- నోటు పుస్తకంలో వంద పేజీలు ఉన్నాయి. [ ] పేజీలు

* ఖాళీలలో అంకెలను రాయి.

| | |
|---|---|
| ముప్పై ఐదు | __5 |
| పంతొమ్మిది | 1__ |
| అరవై నాలుగు | 6__ |
| నలభై ఆరు | __6 |
| తొంభై తొమ్మిది | __9 |
| ముప్పై ఎనిమిది | 3__ |

* ఇచ్చిన సంఖ్యల పేర్లలోని తప్పు ఒప్పులను గుర్తించుము. గడులలో ✗ లేదా ✓ అనే గుర్తులను పెట్టి సరిచేసి రాయి.

- నలభై ఆరు [ ] ________________
- డెబ్భై నాలుగు [ ] ________________
- పంతొమ్మిది [ ] ________________
- ముప్పై ఏడు [ ] ________________

## 3 ఒకట్లు మరియు పదులు





ఈ దండలోపది పూసలు ఉన్నాయి. అందుకే ఇది ఒక పదుల దండ

ఒకవేళ ఈ పదుల దండను విడదీస్తే?

పది ఒకట్ల పూసలు అవుతాయి.

పది పూసలు ఒకటై కలిస్తే ఏమవుతుంది?

ఒక పదుల దండ అవుతుంది.

పది కంటే తక్కువ పూసలు కలిస్తే పదుల దండ అవుతుందా?

కాదు.

### * గడిలో సరైన సంఖ్యలను రాయి.

- సానిక వద్ద ఒక పదుల దండ ఉంది, అనగా ఆమె వద్ద ☐ పూసలు ఉన్నాయి.
- మయురేష్ వద్ద ఒక పదుల పూసలు మరియు ఎనిమిది ఒకట్ల పూసలు ఉన్నాయి, అనగా అతని వద్ద ☐ పూసలు ఉన్నాయి.
- నీతా వద్ద రెండు పదుల పూసలు మరియు తొమ్మిది ఒకట్ల పూసలు ఉన్నాయి, అనగా ఆమె వద్ద ☐ పూసలు ఉన్నాయి.

* పట్టికలో ఇచ్చిన విధంగా సానిక యొక్క స్నేహితులు పూసలు తీసుకోవాలన్నచో, ఎన్ని పదుల దండలు, ఎన్ని ఒకట్లు లేదా విడి పూసలను తీసుకొంటారు? బొమ్మను గీసి చూపు.

| స్నేహితులు | పూసల సంఖ్య | పదుల దండలు | విడిపూసలు అంటే ఒకట్లు |
|---|---|---|---|
| మనీష్ | 36 |  |  |
| రియా | 43 | | |
| సోహమ్ | 54 | | |
| జాన్ | 77 | | |
| ఈశా | 82 | | |

- సంఖ్యలోని అంకెల స్థానాలు

3 6

ఇది పదుల స్థానం — ఇది ఒకట్ల స్థానం

36 అనే సంఖ్యలో, పదుల స్థానంలో 3 ఉంది. ఒకట్ల స్థానంలో 6 ఉంది.

6 3

ఇది పదుల స్థానం — ఇది ఒకట్ల స్థానం

63 అనే సంఖ్యలో, పదుల స్థానంలో 6 ఉంది. ఒకట్ల స్థానంలో 3 ఉంది.

* గడిలో సరైన సంఖ్య రాయి.

- 43 అనే సంఖ్యలో, పదుల స్థానంలో ఏ అంకె ఉంది? ☐
- 79 అనే సంఖ్యలో, పదుల స్థానంలో ఏ అంకె ఉంది? ☐
- 59 అనే సంఖ్యలో, పదుల స్థానంలో ఏ అంకె ఉంది? ☐
- 95 అనే సంఖ్యలో, పదుల స్థానంలో ఏ అంకె ఉంది? ☐



విద్యార్థులచే వివిధ ఉదాహరణల ద్వారా పదులు, ఒకట్లు వీటి అభ్యాసం చేయించండి.

* మొత్తం ఎన్ని పూసలు ఉన్నాయో రాయి.



పై పటంలో 10 పూసల ఒక సమూహం, ఈ విధంగా పూసల సమూహాలను తయారుచేయి.

గడులలో సరైన సంఖ్య రాయి. 10 పూసలు ☐ సమూహం, విడి ☐ పూసలు

* 10 వస్తువుల ఒక సమూహం ఈ విధంగా వస్తువుల సమూహాలను చేయి. గడులలో సంఖ్యలను రాయి.



పది పూసలు ☐ సమూహాలు

విడి పూసలు ☐

మొత్తం పూసలు ☐



పది చెంచాల ☐ సమూహాలు

విడి చెంచాల ☐

మొత్తం చెంచాలు ☐



పది పెన్సిళ్ళ ☐ సమూహాలు

విడి పెన్సిళ్ళు ☐

మొత్తం పెన్సిళ్ళు ☐

* 10 చుక్కల ఒక సమూహం, ఇలా చుక్కల పదుల సమూహాలను చేయి. పట్టికను పూరించు.

| పేర్లు | చుక్కలు | పదులు | ఒకట్లు | సంఖ్యలు |
|---|---|---|---|---|
| విజయ్ |  | 1 | 2 | 12 |
| సుమన్ |  | | | |
| మోహిత్ |  | | | |
| అష్రఫ్ |  | | | |
| మరియా |  | | | |

## సంఖ్యలలోని అంకెల సహజ విలువ



ఇవి 12 సుద్దముక్కలు ఉన్నాయి.
12 అనే సంఖ్యలో 1, 2 అనే రెండు అంకెలు ఉన్నాయి.
1 అనే అంకె సహజ విలువ 1
2 అనే అంకె సహజ విలువ 2



ఇవి 21 సుద్ద ముక్కలు ఉన్నాయి.
21 అనే సంఖ్యలో 2, 1 అనే రెండు అంకెలు ఉన్నాయి.
2 అనే అంకె సహజ విలువ 2
1 అనే అంకె సహజ విలువ 1

73 అనే సంఖ్యలో
7 అంకె సహజ విలువ 7
3 అంకె సహజ విలువ 3

37 అనే సంఖ్యలో
3 అంకె సహజ విలువ 3
7 అంకె సహజ విలువ 7

✻ గడిలో సరైన సంఖ్య రాయి.

(1) 18 సంఖ్యలో 1 అంకె సహజ విలువ ☐ 8 అంకె సహజ విలువ ☐

(2) 27 సంఖ్యలో 2 అంకె సహజ విలువ ☐ 7 అంకె సహజ విలువ ☐

## సంఖ్యలోని అంకెల స్థాన విలువ

| పదులు | ఒకట్లు |
|---|---|
| 1  | 3  |

1 పదులు అనగా 10
3 ఒకట్లు అనగా 3

పదుల స్థానంలో 1, కావున దాని స్థాన విలువ 10
ఒకట్లు స్థానంలో 3, కావున దాని స్థాన విలువ 3

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2  | 4  |

2 పదులు అనగా 20
4 ఒకట్లు అనగా 4

పదుల స్థానంలో 2, కావున దాని స్థాన విలువ 20
ఒకట్లు స్థానంలో 4, కావున దాని స్థాన విలువ 4



## అర్థం చేసుకో

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2  | 9  |
| 2 పదులు | 9 ఒకట్లు |
| 20 | 9 |

29 అనే రెండంకెల సంఖ్యలో,

2 అంకె యొక్క సహజ విలువ 2 మరియు 9 అనే అంకె విలువ 9.

2 అనే అంకె స్థాన విలువ 20 మరియు 9 అనే అంకె స్థాన విలువ 9.

> సంఖ్యలోని అంకెల స్థాన విలువ స్థానాన్ని బట్టి నిర్ణయించబడుతుంది.

### * పరిశీలించి, సాధించు.

| | 17 | | 40 | | 55 | | 68 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | పదులు | ఒకట్లు | ప | ఒ | ప | ఒ | ప | ఒ |
| |  |  |  | |  |  |  |  |
| | 1 | 7 | 4 | 0 | 5 | 5 | 6 | 8 |
| సహజ అంకెల విలువ | 1 | 7 | 4 | 0 | 5 | 5 | 6 | 8 |
| అంకెల స్థాన విలువ | 10 | 7 | 40 | | | | | |
| అంకెల విస్తరణ రూపం | 10 + 7 | | + | | + | | + | |



> విద్యార్థులకు 10 నుండి 99 వరకు రెండంకెల సంఖ్యలలోని అంకెల స్థాన విలువ అనే భావనను అర్థం అయ్యేట్లు చెప్పండి. ప్రతి విద్యార్థికి అర్థం అయ్యేట్లు చూడండి. స్థాన విలువకు సంబంధించి ఎక్కువ ఉదాహరణలను అభ్యాసం చేయించండి.

* కింద గీత గీసిన అంకెల సహజ విలువ మరియు స్థాన విలువలను రాయి.

| సంఖ్యలు | సహజ విలువ | స్థాన విలువ |
|---|---|---|
| $\underline{3}2$ | | |
| $4\underline{0}$ | | |
| $\underline{5}6$ | | |
| $\underline{7}5$ | | |
| $8\underline{7}$ | | |

| సంఖ్యలు | సహజ విలువ | స్థాన విలువ |
|---|---|---|
| $3\underline{1}$ | | |
| $\underline{4}5$ | | |
| $\underline{6}9$ | | |
| $7\underline{3}$ | | |
| $9\underline{8}$ | | |

* రెండంకెల సంఖ్యలను రాయి.

(1) దానిలో 5 అంకె స్థాన విలువ 50 ఉన్న సంఖ్య ☐

(2) దానిలో 8 అంకె స్థాన విలువ 8 ఉన్న సంఖ్య ☐

(3) దానిలో 3 అంకె స్థాన విలువ 3 ఉన్న సంఖ్య ☐

(4) దానిలో 7 అంకె స్థాన విలువ 70 ఉన్న సంఖ్య ☐

* కింది వాక్యాలు తప్పు, ఒప్పులను గుర్తించి, గడులలో ✗ లేదా ✓ గుర్తులను రాయి.

(1) 62 ఈ సంఖ్యలో 6 అంకె స్థాన విలువ 60 ☐

(2) 29 ఈ సంఖ్యలో 9 అంకె సహజ విలువ 90 ☐

(3) 17 ఈ సంఖ్యలో 1 అంకె స్థాన విలువ 1 ☐

(4) 38 ఈ సంఖ్యలో 3 అంకె సహజ విలువ 3 ☐

* గడులలో సరైన సంఖ్యలను రాయి

(1) 54 ఈ సంఖ్యలో 5 యొక్క సహజ విలువ ☐ మరియు 5 యొక్క స్థాన విలువ.....

(2) 68 ఈ సంఖ్యలో 8 యొక్క సహజ విలువ ☐ మరియు 8 యొక్క స్థాన విలువ.....

(3) 86 ఈ సంఖ్యలో 6 యొక్క సహజ విలువ ☐ మరియు 6 యొక్క స్థాన విలువ.....

(4) 90 ఈ సంఖ్యలో 0 యొక్క సహజ విలువ ☐ మరియు 0 యొక్క స్థాన విలువ.....

# సంఖ్యలు చిన్నవి – పెద్దవి

**పునర్విమర్శ: ఇచ్చిన గడులలో చిన్న సంఖ్యకు ◯ చుట్టు.**

3, 6     2, 9     4, 7

రమ వద్ద 9 పూసలున్నాయి, గీత వద్ద 13 పూసలున్నాయి. ఎవరి వద్ద ఎక్కువ పూసలున్నాయి?

రమ వద్దనున్న పూసలు 9

గీత వద్దనున్న పూసలు 13



గీత వద్ద ఎక్కువ పూసలు ఉన్నాయి.

13 సంఖ్య 9 కన్నా పెద్ద సంఖ్య. 9 అనే సంఖ్య 13 కంటే చిన్నది.

**పదుల స్థానం, ఒకట్ల స్థానాలను చూసి సంఖ్యలను చిన్నవి – పెద్దవి అని ఎలా నిర్ణయించవచ్చు?**

- 19 మరియు 25 లలో పెద్ద సంఖ్య ఏది? మరియు చిన్న సంఖ్య ఏది?



| పదులు | ఒకట్లు |
|---|---|
| 1 | 9 |
| 2 | 5 |

25 పూసలు 19 పూసల కంటే ఎక్కువ. కావున 25 అనే సంఖ్య 19 కంటే పెద్దది. దీనిని బట్టి ఏమి అర్థమవుతుంది?

ఏ రెండంకెల సంఖ్యలోనైతే పదుల స్థానంలోని అంకె పెద్దదో, ఆ సంఖ్య పెద్దది అవుతుంది. కావున 25 అనేది 19 కంటే పెద్దది. దీనిని మనం $25>19$ చిహ్నంతో అని రాస్తాము.

అనగా, 19 అనే సంఖ్య 25 కంటే చిన్నది. దీనిని మనం $19<25$ చిహ్నంతో అని రాస్తాము.



## పదుల స్థానంలో సమాన అంకెలు ఉన్నట్లయితే, పెద్ద సంఖ్యను ఎలా గుర్తించాలి?



| పదులు | ఒకట్లు |
|---|---|
| 1 | 5 |
| 1 | 8 |

18 పూసలు 15 పూసల కంటే ఎక్కువ. కావున 18 అనే సంఖ్య 15 కంటే పెద్దది. రెండు సంఖ్యల పదులు సమానం. కావున ఒకట్ల స్థానాలలోని అంకె చూద్దాం. 5<8 అనగా 18 సంఖ్యలోని ఒకట్లు పెద్దది. దీని నుండి ఏమి అర్థమవుతుంది?



పదులు సమానంగా ఉంటే, ఏ సంఖ్యలోనైతే ఒకట్ల స్థానంలోని అంకె పెద్దదైతే ఆ సంఖ్య పెద్దది అవుతుంది. కావున 18 సంఖ్య 15 కంటే పెద్దది. దానిని మనం చిహ్నం ఉపయోగించి 18>15 అని రాస్తాము.

అనగా 15 అనే సంఖ్య 18 కంటే చిన్నది. దీనిని మనం చిహ్నంతో 15<18 అని రాస్తాము.

**27 మరియు 32 సంఖ్యలలో చిన్నది, పెద్దది నిర్ణయించుట.**

| సంఖ్యలు | పదులు | ఒకట్లు | పదులు పెద్దది గల సంఖ్య | చిహ్నం ఉపయోగించి |
|---|---|---|---|---|
| 27 | 2 | 7 | 32 | 27 కంటే 32 అనే సంఖ్య పెద్దది. కావున 32>27 అనగా, 27<32 |
| 32 | 3 | 2 | | |

* కింది గడులలో సరైన సంఖ్యలను రాయి.

| సంఖ్యలు | పదులు | ఒకట్లు | పదులు పెద్దది గల సంఖ్య | చిహ్నం ఉపయోగించి |
|---|---|---|---|---|
| 74 | | | | ☐ > ☐ |
| 58 | | | | ☐ < ☐ |

**63 మరియు 61 ఈ సంఖ్యలలో పెద్ద సంఖ్య ఏది ?**

| సంఖ్యలు | పదులు | ఒకట్లు | ఒకట్లు పెద్దది గల సంఖ్యలు (పదుల స్థానంలో అంకెలు సమానంగా ఉండడం వలన) | చిహ్నం ఉపయోగించి |
|---|---|---|---|---|
| 63 | 6 | 3 | 63 | 61 కంటే 63 అనే సంఖ్య పెద్దది కావున 63 > 61 అనగా 61 < 63 |
| 61 | 6 | 1 | | |

✻ కింది గడులలో సరైన సంఖ్యలను రాయి.

| సంఖ్యలు | పదులు | ఒకట్లు | ఒకట్లు పెద్దది గల సంఖ్యలు (పదుల స్థానంలో అంకెలు సమానంగా ఉండడం వలన) | చిహ్నం ఉపయోగించి |
|---|---|---|---|---|
| 42 | | | | □ > □ |
| 45 | | | | □ < □ |

✻ సమాధానం చెప్పు.

(1) రమేష్ వయస్సు 32 ఏళ్ళు, సురేష్ వయస్సు 24 ఏళ్ళు. వయస్సులో ఎవరు పెద్ద ?

(2) సీమ వయస్సు 42 ఏళ్ళు, కామిని వయస్సు 27 ఏళ్ళు. వయస్సులో ఎవరు చిన్న ?

✻ తప్పు, ఒప్పులను గుర్తించు. గడులలో ✗ లేదా ✓ గుర్తులను రాయి.

(1) 48 అనే సంఖ్య 35 కంటే పెద్దది □

(2) 39 > 25 □

(3) 92 < 43 □

(4) 82 అనే సంఖ్య 29 కంటే చిన్నది □



## చేసి చూడు

1 నుండి 9 అంకెల కార్డులను ఉపయోగించి ఏవైనా రెండంకెల రెండు సంఖ్యలను తయారుచేయి. ఆ రెండు సంఖ్యలలో చిన్నది, పెద్ద సంఖ్యలను నిర్ణయించు, వేర్వేరు అంకెల కార్డులను తీసుకుని ఈ కృత్యాన్ని చేయి.

## అన్నింటి కంటే చిన్న – అన్నింటి కంటే పెద్ద సంఖ్యలు

**22, 13, 34**

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2 | 2 |
| 1 | 3 |
| 3 | 4 |

అన్నిటి కంటే చిన్న పదులు కావున అన్నింటికంటే చిన్న సంఖ్య

అన్నింటికంటే పెద్ద పదులు కావున అన్నింటికంటే పెద్ద సంఖ్య

అన్నింటికంటే చిన్న సంఖ్య **13** అన్నింటికంటే పెద్ద సంఖ్య **34**

**25, 23, 13**

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2 | 5 |
| 2 | 3 |
| 1 | 3 |

పదులు సమానంగా ఉండి 1 కంటే పెద్దది

అన్నింటికంటే చిన్న పదులు కావున అన్నింటికంటే చిన్న సంఖ్య

పదులు సమానం అందువలన, ఒకట్లు పెద్దది కల సంఖ్య పెద్దది.

అన్నింటికంటే చిన్న సంఖ్య **13** అన్నింటికంటే పెద్ద సంఖ్య **25**

**26, 14, 15**

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2 | 6 |
| 1 | 4 |
| 1 | 5 |

అన్నింటికంటే పెద్ద పదులు కావున అన్నింటికంటే పెద్ద సంఖ్య

పదులు సమానంగా ఉండి 2 కంటే చిన్నది.

పదులు సమానం కావున, ఒకట్లు చిన్నగా ఉన్న సంఖ్య చిన్నది.

అన్నింటికంటే చిన్న సంఖ్య **14** అన్నింటికంటే పెద్ద సంఖ్య **26**

### * ఇచ్చిన సంఖ్యలలో అన్నింటికంటే పెద్ద సంఖ్య మరియు చిన్న సంఖ్య రాయి

| సంఖ్యలు | అన్నింటికంటే పెద్ద సంఖ్య | అన్నింటికంటే చిన్న సంఖ్య |
|---|---|---|
| 10, 30, 20 | | |
| 41, 17, 25 | | |
| 23, 16, 19 | | |
| 55, 67, 56 | | |

## ● ఇచ్చిన రెండు అంకెలతో సంఖ్యలను తయారుచేయడం.

ఉపాధ్యాయుడు: 3 మరియు 6 అంకెలను ఉపయోగించి రెండంకెల సంఖ్యలను తయారు చేయండి.

| సల్మాన్ తయారుచేసిన సంఖ్యలు | సచిన్ తయారుచేసిన సంఖ్యలు | జాన్ తయారుచేసిన సంఖ్యలు |
|---|---|---|
| 3, 6<br>36 63 | 3, 6<br>33 66 | 3,6<br>36 66 63 33 |

ఉపాధ్యాయుడు: అరే వ్వా! చాలా బాగుంది, ఇపుడు ఈ నాలుగు సంఖ్యలలో చిన్నవి-పెద్దవి నిర్ణయించండి.

సల్మా: మనం ఈ సంఖ్యలను ఒకట్లు మరియు పదుల రూపంలో రాద్దాం.

సచిన్: వీటిలో అన్నింటికంటే చిన్న సంఖ్య 33

సల్మా: అన్నింటి కంటే పెద్ద సంఖ్య 66

ఉపాధ్యాయుడు: శభాష్! కాని మీరు వీటిని ఎలా నిర్ణయించారు?

సచిన్ మరియు సల్మా: ఈ నాలుగు సంఖ్యలలోని పదులు మరియు ఒకట్లను ఆలోచించి నిర్ణయించాము.

ఉపాధ్యాయుడు: శభాష్!

| సంఖ్యలు | పదులు | ఒకట్లు |
|---|---|---|
| 36 | 3 | 6 |
| 63 | 6 | 3 |
| 33 | 3 | 3 |
| 66 | 6 | 6 |

### ✻ ఇచ్చిన అంకెలతో రెండంకెల సంఖ్యలను తయారుచేయి, వాటన్నింటిలో అన్నింటి కన్నా పెద్ద సంఖ్య మరియు చిన్న సంఖ్యలను రాయి.

| అంకెలు | సంఖ్యలు | అన్నింటికంటే పెద్ద సంఖ్య | అన్నింటికంటే చిన్న సంఖ్య |
|---|---|---|---|
| 4, 2 | 42, 24, 22, 44 | 44 | 22 |
| 3, 1 | | | |
| 4, 9 | | | |
| 7, 2 | | | |
| 3, 8 | | | |
| 6, 2 | | | |
| 5, 0 | | | |
| 5, 1 | | | |



విద్యార్థులకు రెండంకెలు ఇచ్చి ఎక్కువలో ఎక్కువ రెండంకెల సంఖ్యలను తయారు చేయించండి. వాటిలో చిన్న-పెద్ద సంఖ్యలను నిర్ణయించటం అభ్యాసం చేయించండి. 0 మరియు 5 ఈ రెండంకెలను ఇచ్చినపుడు 50 అనే రెండంకెల సంఖ్యలు ఏర్పడుతాయని స్పష్టం చేయండి. ప్రతి విద్యార్థి ఈ కృత్యంలో అర్థవంతంగా పాల్గొనేటట్లు చూడండి.

## మూడు సంఖ్యల ఆరోహణ క్రమం

**13, 34, 24** సంఖ్యల ఆరోహణ క్రమం:

| సంఖ్యలు | పదులు | ఒకట్లు |
|---|---|---|
| 13 | 1 | 3 |
| 34 | 3 | 4 |
| 24 | 2 | 4 |

అన్నింటికంటే చిన్న పదులు కావున అన్నింటికంటే చిన్న సంఖ్య ← 13

అన్నింటికంటే పెద్ద పదులు కావున అన్నింటికంటే పెద్ద సంఖ్య ← 34

- అన్నింటికంటే చిన్న సంఖ్య 13
- అన్నింటికంటే పెద్ద సంఖ్య 34
- మిగిలిన సంఖ్య 24







✻ సంఖ్యల ఆరోహణ క్రమాన్ని రాయి.

| సంఖ్యలు | ఆరోహణ క్రమం |
|---|---|
| 33, 17, 42 | |
| 60, 69, 55 | |
| 68, 47, 49 | |

| సంఖ్యలు | ఆరోహణ క్రమం |
|---|---|
| 36, 19, 82 | |
| 50, 20, 40 | |
| 76, 95, 46 | |

- **మూడు సంఖ్యల అవరోహణ క్రమం**

**63, 28, 71 సంఖ్యల అవరోహణ క్రమం:**

| సంఖ్యలు | పదులు | ఒకట్లు |
|---|---|---|
| 63 | 6 | 3 |
| 28 | 2 | 8 |
| 71 | 7 | 1 |

అన్నింటికంటే చిన్న పదులు కావున అన్నింటికంటే చిన్న సంఖ్య (28)

అన్నింటికంటే పెద్ద పదులు కావున అన్నింటికంటే పెద్ద సంఖ్య (71)

- అన్నింటికంటే చిన్న సంఖ్య 28
- అన్నింటికంటే పెద్ద సంఖ్య 71
- మిగిలిన సంఖ్య 63







✻ సంఖ్యల అవరోహణ క్రమాన్ని రాయి.

| సంఖ్యలు | అవరోహణ క్రమం |
|---|---|
| 49, 21, 14 | |
| 80, 90, 10 | |

| సంఖ్యలు | అవరోహణ క్రమం |
|---|---|
| 11, 28, 14 | |
| 72, 79, 45 | |

✻ సంఖ్యల ఆరోహణ మరియు అవరోహణ క్రమాలను రాయి.

| సంఖ్యలు | ఆరోహణ క్రమం | అవరోహణ క్రమం |
|---|---|---|
| 18, 38, 8 | | |
| 24, 10, 15 | | |
| 65, 78, 71 | | |
| 68, 42, 49 | | |

● సంఖ్యల ఆరోహణ మరియు అవరోహణ క్రమం (1 నుండి 100 వరకు పట్టికను ఉపయోగించి)

(అ) 13, 35 మరియు 27 సంఖ్యల ఆరోహణ క్రమాన్ని రాద్దాం.

(ఆ) ఈ సంఖ్యలను 1 నుండి 100 ల పట్టికలో వెతకండి. వాటికి ◯ చుట్టండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 11 | 21 | 31 | 41 | 51 | 61 | 71 | 81 | 91 |
| 2 | 12 | 22 | 32 | 42 | 52 | 62 | 72 | 82 | 92 |
| 3 | (13) | 23 | 33 | 43 | 53 | 63 | 73 | 83 | 93 |
| 4 | 14 | 24 | 34 | 44 | 54 | 64 | 74 | 84 | 94 |
| 5 | 15 | 25 | (35) | 45 | 55 | 65 | 75 | 85 | 95 |
| 6 | 16 | 26 | 36 | 46 | 56 | 66 | 76 | 86 | 96 |
| 7 | 17 | (27) | 37 | 47 | 57 | 67 | 77 | 87 | 97 |
| 8 | 18 | 28 | 38 | 48 | 58 | 68 | 78 | 88 | 98 |
| 9 | 19 | 29 | 39 | 49 | 59 | 69 | 79 | 89 | 99 |
| 10 | 20 | 30 | 40 | 50 | 60 | 70 | 80 | 90 | 100 |

1 నుండి 100 ల పట్టిక ప్రకారం సంఖ్యల క్రమం 13, 27, 35 ఇదే వాటి ఆరోహణ క్రమం.

1 నుండి 100 ల పట్టికలో సంఖ్యలు ఆరోహణ క్రమంలో ఉంటాయి.

✻ **1 నుండి 100 ల పట్టికను ఉపయోగించి సంఖ్యలను ఆరోహణ క్రమంలో రాయి.**

| సంఖ్యలు | ఆరోహణ క్రమం |
|---|---|
| 11, 28, 25 | |
| 5, 42, 19 | |

| సంఖ్యలు | ఆరోహణ క్రమం |
|---|---|
| 16, 58, 35 | |
| 68, 32, 59 | |



## ఆలోచించు

**9, 46, 25 సంఖ్యలను 1 నుండి 100 ల పట్టిక ఆధారంగా అవరోహణ క్రమంలో రాయవచ్చా?**



పదుల, ఒకట్ల ఉపయోగం అదేవిధంగా 1 నుండి 100 ల పట్టికను ఉపయోగించి అభ్యాసం చేయించిన తర్వాత, ఆరోహణ – అవరోహణ క్రమాలు ప్రతి విద్యార్థి నోటికి చెప్పడం వచ్చేంత వరకు అభ్యాసం చేయించండి. ప్రతి విద్యార్థికి అర్థం అయ్యేటట్లు చూడండి.

# 7 అంచెలను లెక్కించుట

- అంచెల గంతుల ఆట




పరేశ్ గంతుల అంచెలు: **2** ఏ సంఖ్య నుండి గంతులు వేయడం మొదలు పెట్టాడు? **1**

పరేశ్ ఏ సంఖ్యలపై గంతులు వేశాడో, వాటిని రితిక నమోదు చేసింది.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 5 | 7 | 9 | 11 | 13 | 15 | 17 | 19 |






రాణి గంతుల అంచెలు: **2** ఏ సంఖ్య నుండి గంతులు వేయడం మొదలు పెట్టింది? **2**

రాణి ఏ సంఖ్యలపై గంతులు వేసిందో, వాటిని రితిక నమోదు చేసింది.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 4 | 6 | 8 | 10 | 12 | 14 | 16 | 18 | 20 |



✻ ఉదాహరణను సాధించు.

**3** యొక్క అంచె: **2** అనే సంఖ్య నుండి గంతులు వేయడం మొదలు పెట్టారు. సంఖ్యా పట్టి మీద గంతులను చూపించు.

| | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |

ఏయే సంఖ్యలపై గంతులు వేశారో రాయి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

✻ సంఖ్యా పట్టి ఆధారంగా అంచెలను గుర్తించు తరువాతి సంఖ్యలను రాయి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 5 | | | | | | | | |
| 6 | 9 | | | | | | | | |
| 1 | 5 | | | | | | | | |
| 5 | 10 | | | | | | | | |
| 2 | 12 | | | | | | | | |
| 3 | 13 | | | | | | | | |
| 10 | 20 | | | | | | | | |



వేర్వేరు అంచెల ద్వారా వచ్చే సంఖ్యల అభ్యాసం చేయించండి. 10 యొక్క అంచెల కొన్ని ఉదాహరణలను ఉద్దేశపూర్వకంగా తీసుకుని కేవలం పదులస్థానం మాత్రమే ఎలా మారుతుందో ప్రతి విద్యార్థి దృష్టి పెట్టించండి. 10వ అంచెలలోని గంతులలో పదుల గంతులు అని చెప్పవచ్చు అని విద్యార్థులకు స్పష్టం చేయండి.

## ● మొక్కలను నాటుదాం. మొక్కలను పెంచుదాం

పాఠశాల తోటలో మొక్కలు నాటడం కొరకు విద్యార్థులు మొక్కలను తెచ్చారు.







✻ మొత్తం మొక్కలను లెక్కించి రాయి.

| | | |
|---|---|---|
| గౌతమి మొక్కలు | | 5 |
| రోహన్ మొక్కలు | + | 4 |
| మొత్తం మొక్కలు | | ☐ |

అనగా ☐ + ☐ = ☐

✻ మొత్తం మొక్కలను లెక్కించి రాయి.

| | | |
|---|---|---|
| సోహమ్ మొక్కలు | | 7 |
| మనాలి మొక్కలు | + | 0 |
| మొత్తం మొక్కలు | | ☐ |

అనగా ☐ + ☐ = ☐




మొత్తం మొక్కలు ఎన్ని ? ☐

| | | |
|---|---|---|
| ఆరతి మొక్కలు | | ☐ |
| సచిన్ మొక్కలు | + | ☐ |
| మొత్తం మొక్కలు | | ☐ |

అనగా ☐ + ☐ = ☐




మొత్తం మొక్కలు ఎన్ని ? ☐

| | | |
|---|---|---|
| సలీం మొక్కలు | | ☐ |
| కుణాల్ మొక్కలు | + | ☐ |
| మొత్తం మొక్కలు | | ☐ |

అనగా ☐ + ☐ = ☐

పదండి సంఖ్యా పట్టిని ఉపయోగించి వెతుకుదాం.

| | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |

- **రెండంకెల సంఖ్యల కూడిక అంటే ఏమిటి?**

25 + 14 = ?   సంఖ్యా పట్టిని ఉపయోగించి కూడిక చేసి అర్థం చేసుకుందాం.

| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 | 32 | 33 | 34 | 35 | 36 | 37 | 38 | 39 | 40 |

25 + 14 = 39










9 ఒకట్లు

3 పదులు

39

అనగా 25 + 14 = 39

- **కూడిక పద్ధతి**

**అడ్డు వరస పద్ధతి**

25 + 14 = 39

దీనినే మనం ఇలా చేయవచ్చు

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2 | 5 |
| + 1 | 4 |
| 3 | 9 |

**నిలువు వరస పద్ధతి**

నిలువు వరస పద్ధతిలో కూడిక

- **కూడిక (నిలువు వరస పద్ధతిలో చేసి)**

25 + 14 = ☐

| పదులు | ఒకట్లు |
|---|---|
|  + |  |
| 3 | 9 |

దీని నుండి

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2 | 5 |
| + 1 | 4 |
| 3 | 9 |

22 + 10 = ☐

| ప | ఒ |
|---|---|
| + | |
| 3 | 2 |

దీని నుండి →

| ప | ఒ |
|---|---|
| + | |
| | |

✻ ఉదాహరణలను సాధించు.

| ప | ఒ |
|---|---|
| 7<br>+ | 6<br>2 |
| | |

| ప | ఒ |
|---|---|
| 4<br>+ | 3<br>0 |
| | |

| ప | ఒ |
|---|---|
| 3<br>+ 4 | 3<br>5 |
| | |

| ప | ఒ |
|---|---|
| 6<br>+ 2 | 0<br>7 |
| | |

| ప | ఒ |
|---|---|
| 5<br>+ 3 | 1<br>5 |
| | |

| ప | ఒ |
|---|---|
| 6<br>+ 1 | 3<br>3 |
| | |

| ప | ఒ |
|---|---|
| 4<br>+ 2 | 4<br>3 |
| | |

| ప | ఒ |
|---|---|
| 5<br>+ 2 | 5<br>4 |
| | |

● కూడిక (అడ్డు వరస పద్ధతిలో చేసి)

ప ఒ   ప ఒ   ప ఒ
2 5 + 1 4 = 3 9

అడ్డు వరస పద్ధతిలో కూడిక ఈ విధంగా చేస్తారు.

✻ ఉదాహరణలను సాధించు.

34 + 12 = ☐    15 + 23 = ☐    41 + 26 = ☐



పదుల దండలు, పూసలు, పదుల కర్రలు అదే విధంగా పరిసరాలలో లభించే వస్తువులు వాటి సహాయంతో కూడికలు అధికంగా అభ్యాసం చేయించండి. ప్రతి విద్యార్థికి అర్థం అయ్యేట్లు చూడండి.

* ఉదాహరణలను సాధించు.

- రెండవ తరగతిలో 30 మంది విద్యార్థులు  ఉన్నారు.
- ఒకటవ తరగతిలో 28 మంది విద్యార్థులు ఉన్నారు.
- అయిన రెండు తరగతులలో కలిపి మొత్తం విద్యార్థులు ఎంత మంది ఉన్నారు?

రెండు తరగతులలో కలిపి మొత్తం ____ మంది విద్యార్థులు ఉన్నారు.

| పదులు | ఒకట్లు |
|---|---|
| 3 | 0 |
| + 2 | 8 |
| | |

- రాఘవ ఇంట్లో 36 దానిమ్మ పండ్లు  ఉన్నాయి.
- నాన్న పొలం నుండి ఇంకా 23 దానిమ్మ పండ్లను ఇంటికి తెచ్చారు.
- అయిన రాఘవ ఇంట్లో ఇప్పుడు దానిమ్మ పండ్లు ఎన్ని ఉన్నాయి?

రాఘవ ఇంట్లో ఇప్పుడు మొత్తం ____ దానిమ్మ పండ్లు ఉన్నాయి.

| ప | ఒ |
|---|---|
| 3 | 6 |
| + 2 | 3 |
| | |

ఒక బస్సులో  32 మంది ప్రయాణికులు  ఉన్నారు. అందులో ఇంకా 14 మంది ప్రయాణికులు ఎక్కారు. అయిన బస్సులో మొత్తం ఉన్న ప్రయాణికులు ఎంత మంది?

బస్సులో ఇప్పుడు మొత్తం ____ మంది ప్రయాణికులు ఉన్నారు.

| ప | ఒ |
|---|---|
| | |
| | |

అనిత వద్ద 14 శంఖువులు  ఉన్నాయి. అమీనా 53 శంఖువులను అనితకు ఇచ్చింది. అయిన అనిత వద్ద మొత్తం ఎన్ని శంఖువులు జమ అయినవి?

అనిత వద్ద మొత్తం ____ శంఖువులు జమ అయినవి.

| ప | ఒ |
|---|---|
| | |
| | |

* కూడిక పదసమస్యలు తయారు చేసి చెప్పు.

అనగా 23, 25 ఉదాహరణ: ఒక తరగతిలో 23 మంది బాలురు, 25 మంది బాలికలు ఉన్నారు. అయిన ఆ తరగతిలో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?

(1) 23, 12 (2) 54, 13

(3) 36, 12 (4) 49, 20

## • కూడిక గమ్మత్తు

రాజు వద్ద 4 లడ్డూలు ఉన్నాయి. మీన వద్ద 5 లడ్డూలు ఉన్నాయి. ఒక డబ్బాలో రాజు తన వద్ద ఉన్న లడ్డూలను వేశాడు. తర్వాత మీన కూడా తన లడ్డూలను డబ్బాలో వేసింది. ఇప్పుడు డబ్బాలో మొత్తం ఎన్ని లడ్డూలు ఉన్నాయి?

| రాజు వద్ద ఉన్న లడ్డూలు | + | మీన వద్ద ఉన్న లడ్డూలు | = | మొత్తం లడ్డూలు |
|---|---|---|---|---|
| 4 | + | 5 | = | 9 |

ఒకవేళ మీన తన వద్ద ఉన్న లడ్డూలను ముందుగా వేసి, తర్వాత రాజు తన వద్ద ఉన్న లడ్డూలను వేసినచో ఇప్పుడు డబ్బాలో ఎన్ని లడ్డూలు అవుతాయి?

| మీన వద్ద ఉన్న లడ్డూలు | + | రాజు వద్ద ఉన్న లడ్డూలు | = | మొత్తం లడ్డూలు |
|---|---|---|---|---|
| 4 | + | 5 | = | 9 |







కూడిక చేస్తున్నపుడు సంఖ్యల క్రమం మారినా, కూడిక అంతే వస్తుంది.

*** ఉదాహరణలను సాధించు.**

| | | | |
|---|---|---|---|
| 2 + 3 = ☐ | 3 + 2 = ☐ | 8 + 4 = ☐ | 4 + 8 = ☐ |
| 5 + 1 = ☐ | 1 + 5 = ☐ | 0 + 5 = ☐ | 5 + 0 = ☐ |
| 2 + 1 = ☐ | 1 + 2 = ☐ | 13 +10 = ☐ | 10 + 13= ☐ |
| 4 + 3 = ☐ | 3 + 4 = ☐ | 7 + 2 = ☐ | 2 + 7 = ☐ |
| 9 + 1 = ☐ | 1 + 9 = ☐ | 0 + 8 = ☐ | 8 + 0 = ☐ |
| 6 + 1 = ☐ | 1 + 6 = ☐ | 18 + 10 = ☐ | 10 +18 = ☐ |

# తీసివేత

* చిత్రాలను చూసి గడులలో సరియైన సంఖ్య రాయి.




పాఠశాల సైకిలు స్టాండులో ☐ సైకిల్లు ఉండెను.

వాటిలో ☐ మంది విద్యార్థులు వారి సైకిళ్ళను తీసుకెళ్ళారు.

అయిన స్టాండులో ఎన్ని సైకిల్లు మిగిలినవి. ☐ − ☐ = ☐

కావున సైకిలు స్టాండులో ☐ సైకిల్లు మిగిలినవి.

* ఎన్ని మిగిలినవో రాయి.



5 బుడగలు ఎగిరినవి.

$$\begin{array}{r} 7 \\ -\ 5 \\ \hline \boxed{2} \end{array}$$



ఒక్క బుడగ కూడా ఎగరలేదు.

$$\begin{array}{r} 7 \\ -\ \square \\ \hline \square \end{array}$$



బుడగలన్నీ ఎగిరినవి.

$$\begin{array}{r} 7 \\ -\ \square \\ \hline \square \end{array}$$

- **తీసివేత (సమూహం నుండి తక్కువ చేసి)**



15 పెన్నులలో 4 పెన్నులను అక్క తీసుకుంది, అయిన ఎన్ని పెన్నులు మిగిలాయి?

| | |
|---|---|
| మొత్తం పెన్నులు | 15 |
| అక్క తీసుకున్న పెన్నులు | − 4 |
| మిగిలిన పెన్నులు | ☐ |

- **రెండంకెల సంఖ్యల తీసివేత**

విజయ వద్ద 19 పూలలో 11 పూలను సవిత తీసుకుంది, అయిన ఎన్ని పూలు మిగిలాయి?

పదండి సంఖ్యా పట్టిని ఉపయోగించి వెతుకుదాం.












8 ఒకట్లు

| | |
|---|---|
| విజయ వద్ద ఉన్న పూసలు | 19 |
| సవిత తీసుకున్న పూసలు | − 11 |
| మిగిలిన పూసలు | ☐ |

అనగా 19 − 11 = 8

- **తీసివేత పద్ధతి**

**అడ్డు వరస పద్ధతి**

19 − 11 = 8

దీనినే మనం ఇలా అమర్చవచ్చు.

**నిలువు వరస పద్ధతి**

| పదులు | ఒకట్లు |
|---|---|
| 1 | 9 |
| − 1 | 1 |
| 0 | 8 |

నిలువు వరస పద్ధతిలో తీసివేత

## ● తీసివేత (నిలువు వరస పద్ధతి)

26 − 14 = ☐

| పదులు | ఒకట్లు |
|---|---|
|  |  |
| 1 | 2 |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2 | 6 |
| − 1 | 4 |
| 1 | 2 |

* 59 − 24 = ☐

| పదులు | ఒకట్లు |
|---|---|
|  |  |
| | |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 5 | 9 |
| − 2 | 4 |
| | |

* ఉదాహరణను సాధించు.

| పదులు | ఒకట్లు |
|---|---|
| 6 | 9 |
| − | 8 |
| | |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 4 | 1 |
| − 2 | 0 |
| | |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 4 | 5 |
| − 1 | 2 |
| | |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 6 | 7 |
| − 2 | 3 |
| | |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 2 | 7 |
| − 1 | 3 |
| | |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 8 | 6 |
| − | 5 |
| | |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 9 | 0 |
| − 2 | 0 |
| | |

| పదులు | ఒకట్లు |
|---|---|
| 9 | 9 |
| − 7 | 4 |
| | |



పదుల దండలు, పూసలు, పదుల కర్రలు, విడి దిమ్మెలు అదేవిధంగా పరిసరాలలో లభించే వస్తువులు వాటి సహాయంతో తీసివేతలు (చేతన లేకుండా) ఎక్కువ ఉదాహరణల అభ్యాసాన్ని చేయించండి. విద్యార్థులందరికి అర్థం అయ్యేటట్లు చూడండి.

● తీసివేత (అడ్డు వరస పద్ధతి)

| ప | ఒ | | ప | ఒ | | ప | ఒ |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 9 | − | 1 | 1 | = | 0 | 8 |

అడ్డు వరస పద్ధతిలో తీసివేత ఇలా చేస్తారు.

✻ ఉదాహరణలను సాధించు

38 − 12 = ☐ 49 − 18 = ☐ 97 − 65 = ☐

✻ ఉదాహరణలను సాధించు.

● రత్నదీప్ 67 దీపాలను  తయారుచేశాడు.
● సాహిల్ 42 దీపాలను తయారుచేశాడు.
● రత్నదీప్, సాహిల్ కంటే ఎన్ని దీపాలను ఎక్కువ తయారుచేశాడు?

రత్నదీప్, సాహిల్ కంటే ☐ దీపాలను ఎక్కువ తయారుచేశాడు.

| | పదులు | ఒకట్లు |
|---|---|---|
| | 6 | 7 |
| − | 4 | 2 |
| | | |

● సుధ తాడాటలో మొత్తం 99 గెంతులు వేయాలి.
● సుధ తాడాటలో 51 గెంతులు  వేసింది.
● సుధ తాడాటలో ఇంకనూ ఎన్ని గెంతులు వేయవలెను?

సుధ తాడాటలో ఇంకనూ ☐ గెంతులు వేయవలెను.

| | పదులు | ఒకట్లు |
|---|---|---|
| | 9 | 9 |
| − | 5 | 1 |
| | | |

మధుర వద్ద 85 రూపాయలు ఉన్నవి. ఆమె వాటిలోంచి 24 రూపాయలు ఖర్చు చేసింది, అయిన మధుర వద్ద ఎన్ని రూపాయలు మిగిలి ఉన్నాయి?

మధుర వద్ద ☐ రూపాయలు మిగిలి ఉన్నాయి.

| పదులు | ఒకట్లు |
|---|---|
| | |
| | |

ఒక బస్సులో  45 మంది ప్రయాణికులు  కూర్చున్నారు. తర్వాతి ఊర్లో అందులో నుండి 24 మంది ప్రయాణికులు దిగారు. ఇప్పుడు బస్సులో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారు?

బస్సులో ☐ మంది ప్రయాణికులు ఉన్నారు.

| పదులు | ఒకట్లు |
|---|---|
| | |
| | |

## * తీసివేత పదసమస్యలు తయారు చేసి, రాయి.

అనగా 59, 11 ఉదాహరణ: ప్రథమేశ్ వద్ద 59 రూపాయలు ఉన్నాయి. అతడు అందులో నుండి 11 రూపాయలకు నోటుపుస్తకాన్ని తీసుకున్నాడు, అయిన ప్రథమేశ్ వద్ద ఎన్ని రూపాయలు మిగులుతాయి?

(1) 38, 24

(2) 45, 23

(3) 99, 15

(4) 76, 62

## * ఉదాహరణలను సాధించు.

- శ్యామ్ దుకాణం నుండి 30 రూపాయలకు కంపాస్ పెట్టెను కొన్నాడు. 
- అతడు దుకాణాదారునికి 50 రూపాయలు ఇచ్చాడు
- అయిన శ్యామ్‌కు ఎన్ని రూపాయలు తిరిగి వస్తాయి?

శ్యామ్‌కు ____ రూపాయలు తిరిగి వస్తాయి.

| పదులు | ఒకట్లు |
|---|---|
| | |
| | |

- మంజుల వద్ద 65 రూపాయలు ఉన్నాయి.
- తనకు చక్కెర  తీసుకోవడానికి 85 రూపాయలు కావలెను.
- ఆమెకు ఇంకా ఎన్ని రూపాయలు కావలెను?

మంజులకు ఇంకా ____ రూపాయలు కావలెను.

| పదులు | ఒకట్లు |
|---|---|
| | |
| | |

- అంజలి వద్ద 39 బలపాలు  ఉన్నాయి.
- సంకేత్ వద్ద 18 బలపాలు ఉన్నాయి.
- అయిన అంజలి వద్ద, సంకేత్ కంటే ఎన్ని బలపాలు ఎక్కువ ఉన్నాయి?

అంజలి వద్ద ____ బలపాలు ఎక్కువ ఉనాయి.

| పదులు | ఒకట్లు |
|---|---|
| | |
| | |

రవి వద్ద 28 సపోట మొక్కలు మరియు 11 మామిడి మొక్కలు ఉన్నాయి. అయితే రవి వద్ద మామిడి కంటే సపోట మొక్కలు ఎన్ని ఎక్కువ ఉన్నాయి?

రవి వద్ద మామిడి కంటే ____ సపోట మొక్కలు ఎక్కువ ఉన్నాయి.

| పదులు | ఒకట్లు |
|---|---|
| | |
| | |

## అర్థం చేసుకో




- మహేష్, నీతలు వాళ్ళ నాన్నను నోటుపుస్తకాలు తెమ్మని చెప్పారు.
- నాన్న మహేష్ కొరకు 14, నీత కొరకు 12 నోటు పుస్తకాలు తెచ్చాడు.
- అయిన నాన్న మొత్తం ఎన్ని నోటు పుస్తకాలను తెచ్చాడు?

14 + 12 = 26 అనగా, నాన్న మొత్తం 26 నోటు పుస్తకాలు తెచ్చాడు.

ఒకవేళ నాన్న 26 నోటు పుస్తకాలలో మొదట మహేష్‌కు 14 నోటు పుస్తకాలు ఇచ్చినచో, అయన వద్ద 26−14 = 12 నోటు పుస్తకాలు మిగులుతాయి.

ఒకవేళ నాన్న 26 నోటు పుస్తకాలలో మొదటి నీతకు 12 నోటు పుస్తకాలను ఇచ్చినచో, ఆయన వద్ద 26−12 = 14 నోటు పుస్తకాలు మిగులుతాయి.

అనగా 14+12= 26 దీని నుండి 26−14 = 12 మరియు 26−12 = 14 అవుతుంది

**రెండు సంఖ్యలను కూడగా లభించే సంఖ్య నుండి ఆ రెండు సంఖ్యలలోని ఏదేని ఒక సంఖ్యను తీసివేసిన రెండవ సంఖ్య లభిస్తుంది.**

35 30
65

35 + 30 = 65 దీని నుండి
65 − 35 = 30
65 − 30 = 35

✻ ఉదాహరణలను సాధించు.

42 26
68

42 + 26 = □ దీని నుండి
68 − 42 = □
□ − □ = 42

25 23
48

48 − 25 = □

23 + □ = 48

□ − 23 = 25

✻ ఉదాహరణలను చదివి అర్థం చేసుకో. గడులలో సరైన సంఖ్యలను రాయి.

(1) గిన్నెలో 5 జామ పండ్లు ఉండెను. అందులో ఇంకా 3 జామపండ్లు వేసారు. అయిన గిన్నెలో మొత్తం ఎన్ని జామపండ్లు అయినవి ?

5 + 3 = □ | దీని నుండి, 8 − 5 = □ | 8 − 3 = □

(2) రెండవ తరగతిలో మొత్తం 18 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో కొందరు అబ్బాయిలు మరియు కొందరు అమ్మాయిలు.

□ + □ = 18 | దీని నుండి, 18 − □ = □ | 18 − □ = □



కూడిక, తీసివేతల ఉదాహరణలను ఇచ్చి వాటిలోని సహసంబంధాన్ని అవగతం చేయించండి. తీసివేత నిరూపణ కూడిక చేసి, కూడిక నిరూపణ తీసివేత చేసి, స్పష్టం చేయండి. వివిధ ఉదాహరణలతో అభ్యాసం చేయించండి. ప్రతి విద్యార్థికి కూడిక తీసివేతల సహసంబంధాన్ని అర్థం అయ్యేటట్లు చూడండి.

# గుణకారం

- **అలంకరణ వస్తువులు**















| రెండు – రెండు బలపాల మూడు సమూహాలు | రెండు అనే సంఖ్యను కూడికలో మూడు సార్లు తీసుకుని కూడాను. | అనగా రెండు మూడుల ఆరు |
|---|---|---|

$$2 + 2 + 2 = 2 \times 3 = 6$$

**పూలకుండీలోని పూలను లెక్కిద్దాం.**

ఒక పూలకుండీలో పూలు = ☐

పూలకుండీల సంఖ్య = ☐

మొత్తం పూలు = ☐ + ☐ + ☐

మొత్తం పూలు = ☐ × ☐

(ఒక పూలకుండీలోని పూలు) (పూలకుండీల సంఖ్య)

మొత్తం పూలు = ☐

**తోరణంలోని ఆకులను లెక్కిద్దాం.**

ఒక తోరణంలోని ఆకులు = ☐

తోరణాల సంఖ్య = ☐

మొత్తం ఆకులు = ☐ + ☐ + ☐ + ☐

మొత్తం ఆకులు = ☐ × ☐

(ఒక తోరణంలోని ఆకులు) (తోరణాల సంఖ్య)

మొత్తం ఆకులు = ☐

ఆకుల మొత్తం సంఖ్యను గుణకారాన్ని ఉపయోగించి ఇంకా ఎలా లెక్కించవచ్చు?

## అర్థం చేసుకో

ఒక పూలకుండీలో 3 పూలు, ఇలాంటి 2 పూలకుండీలలో మొత్తం పూలు ఎన్ని?

| ఒక పూలకుండీలోని పూలు | | పూలకుండీలు సంఖ్య | | మొత్తం పూలు |
|---|---|---|---|---|
| 3 | × | 2 | = | 6 |



* ఉదాహరణలను సాధించు.

ఒక గిన్నెలో 2 గులాబ్ జామ్‌లు ఉన్నాయి. ఇలాంటి 4 గిన్నెలలోని మొత్తం గులాబ్ జామ్‌లు ఎన్ని?

